**ప్రకాశం జిల్లా** **తేది:23.10.2022**

**పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు**

**జిల్లా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు మరియు ప్రజలకు స్పెషలిస్ట్ డాక్టర్లచే పలు వైద్య పరీక్షలు నిర్వహణ, మందుల అందజేత**

**ఆరోగ్యమే మహాభాగ్యం... అందరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి: జిల్లా ఎస్పీ గారు.**

**పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఈ రోజు ఎస్పీ గారు జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో పోలీస్ సిబ్బందికి, వారి కుటుంసభ్యులకు మరియు ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య రక్షణే లక్ష్యంగా నిర్వహించిన ఈ క్యాంపులో ఎముకలు, కీళ్ళ, శ్వాస కోశ, పల్మనరీ ఫంక్షన్ టెస్ట్, చర్మ, బాల్యదశ వ్యాధులు, వినాళిక గ్రంధులు, సాధారణ వ్యాధులు, కీళ్ళ వాతము మరియు కండరాల, కంటి, గుండె జబ్బులు, జీర్ణాశయ మరియు నరాల వంటి వ్యాధులు సంబధించిన 13 విభాగాలలో కిమ్స్, రమేష్ సంఘమిత్ర, అమృత హర్ద్ మరియు ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లచే సిబ్బందికి పరీక్షలు నిర్వహించారు.**

**ఈ సంధర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను, సమాజ రక్షణ కొరకు పోలీసులు చేసే త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి నిర్వహించపడుతున్నాయని, ఈ వారోత్సవాల్లో భాగంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల మరియు ప్రజలకు ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా వైద్య శిబిరాలను ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.**

**పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, విధి నిర్వహణలో ఎండనక, వాననక, రేయనక పనిచేయాల్సి ఉండటవలనే కాక ఒత్తిడి వలన కూడా పోలీసులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందని, అదే ఒత్తిడిని వారి కుటుంబ సభ్యులు సైతం ఎదుర్కొంటారన్నారని, పోలీసులు, వారి కుటుంబ సభ్యులు వారి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తారని, ఈ నేపథ్యంలోనే పోలీసులు వారి ఆరోగ్యంపై దృష్టి సారించాలని, స్వల్ప అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యుల్ని సంప్రదించి చికిత్స పొంది ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవాలని ఎస్పీ గారు సూచించారు.**

ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజాసేవకే అంకితమైన పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యం సరిగా లేకుంటే ఏ పని సక్రమంగా చేయలేమని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, అసంతులిత ఆహారం తీసుకోవాలని, జంకు, ప్యాకేజ్డ్, ఆయిల్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని, క్రమ తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మెడిటేషన్ వంటివి చేయాలని సూచించారు.

సిబ్బంది ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ముందుగానే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొంతమంది వారి ఆరోగ్య సమస్యల పట్ల సరైన అవగాహన లేక చూపించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. ఈ ఉచిత మెగా క్యాంపు ఏర్పాటుకు కృషి చేసిన జిల్లా ఎస్పీ గారికి, డాక్టర్లకు పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబం సభ్యులు కృతజ్ఞతలు తెలియచేసినారు.

ఈ మెగా మెడికల్ క్యాంపు లో రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ కు చెందిన డాక్టర్ డి.దీప, కిమ్స్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ సతీష్ కుమార్ రెడ్డి, ఉపాస్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ ఉమాపతి చౌదరి, మానస మన్నె, అమృత హార్ట్ హాస్పిటల్ చెందిన డాక్టర్ కేశవ, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి మరియు ఇతర డాక్టర్లు సిబ్బందికి బి.పి, షుగర్ టెస్ట్, ఈసిజి, హార్ట్ స్కానింగ్, కంటి పరీక్షలు మరియు ఇతర జనరల్ సంబంధిత పలు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఆరోగ్యపరమైన అంశాలలో పోలీస్ సిబ్బంది మరియు ప్రజలకు డాక్టర్లు సలహాలు, సూచనలను తెలియజేసి, మెడిసిన్ అందజేశారు. ఏవైనా ఆరోగ్య సమస్యలుంటే తగిన ముందు జాగ్రత్తలను తీసుకోవాలని వైద్యులు సూచించారు.

ఈ కార్యక్రమంలో *ASP* (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, *ASP* (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, *AR ASP* అశోక్ బాబు గారు, *DSB DSP* బి.మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ మల్లికార్జున రావు, *AR* డిఎస్పీ రాఘవేంద్రరావు, ఒంగోలు తాలూకా సిఐ శ్రీనివాస రెడ్డి, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, హరిబాబు, *RSI* లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


JMJ
NEWS
P9




















Wash Basin
Way

